## శ్రీకృష్ణదేవరాయల జయంతిని

# అధికారికంగా నిర్వహించాలి

- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీజీ.వెంకటేష్ ,తదితరులు




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



## కర్నూలు | నంద్యాల

మంగళవారం | 28 జనవరి 2025 పేజీలు 8


## నంద్యాల మున్సిపాలిటీ..

# బకాయిలు రూ.18 కోట్లు




నంద్యాల మున్సిపల్ కార్యాలయం

- ఏడాదికేడాది పెరిగిపోతున్న బకాయిలు
- బకాయిదారులు బిగ్‌షాట్స్
- ఇంటి పన్ను బకాయిలు రూ.10 కోట్లు పై మాటే..
- నీటి పన్ను బకాయిలు రూ.5 .5కోట్లు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల మున్సిపాలిటీలో పాత బకాయిలు రూ.18 కోట్లు పేరుకుపోయాయి. ఏడాదికేడాది బకాయిలు పెరిగిపోతున్నాయి. బకాయిదారులంతా నంద్యాల బిగ్‌షాట్లే కనిపిస్తున్నారు. నంద్యాల మున్సిపాలిటీలో ఇంటి పన్ను బకాయిలు రూ.10 కోట్లు పై మాటగానే కనిపిస్తున్నాయి. నీటి పన్ను బకాయిలు రూ.5.5 కోట్లు ఉన్నాయి. ప్రతి ఏడాది నీటి పన్ను రూ. 3 కోట్లు ఉండగా ప్రతి ఏడాది బకాయిలు పడుతున్నాయి. ఇంటి పన్ను ప్రతి ఏడాది రూ. 19.56 కోట్లు ఉండగా ప్రతి ఏడాది బకాయిలు పేరుకుపోతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం పాలనా పరంగా చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలను ఇవ్వలేకపోతున్నాయి. ప్రతి వార్డులో సచివాలయాలను ఏర్పాటు చేసింది. నంద్యాల మున్సిపాలిటీలోని రెవెన్యూ విభాగానికి సహాయ పడాల్సిన సచివాలయాల్లోని రెవెన్యూ విభాగం నిర్లక్ష్యం ఫలితంగానే గడిచిన ఐదేళ్ళల్లో బకాయిలు కోట్లు దాటిపోతున్నాయి. 2014 నుంచి ఇప్పటి వరకు

మిగతా 2లో

- విద్యార్థినీ పై దాడి చేసి ..మణికట్టు దగ్గర చేయిని కోసి, జుట్టును కత్తిరించిన దుండగులు
- కాలేజీ పై విద్యార్థి సంఘం నాయకుల దాడి
- పోలీసుల అదుపులో కాలేజీ జోనల్ అధికారి రఘువీర్



విద్యార్థినీ జుట్టు కట్ చేసి నిమ్మకాయలతో కలిపి ఉంచిన దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** విద్యార్థినిపై క్షుద్ర పూజలు చేసి హత్యాయత్నం జరిగిన సంఘటన ఆదివారం రాత్రి నగరంలో శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కర్నూలు నగర శివారులోని బి. తాండ్రపాడు సమీపంలో ఉన్న ఎస్.ఆర్ జూనియర్ కళాశాల నందు బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీశైలం నియోజకవర్గంలోని

మిగతా 2లో

ఎస్.ఆర్ కాలేజీలో విద్యార్థులకు భద్రత కరువు అయ్యింది.గతంలో ఎస్.ఆర్ కాలేజీలో చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన దానిని కళాశాల యాజమాన్యం మసిపూసి మరెడుకాయ చేయాలనే విధంగా ప్రయత్నించి ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి తల్లిదండ్రులను నచ్చజెప్పి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాకుండా చాకచక్యంగా తప్పించుకున్నారు.దీంతో కలేజీలో చదువుతున్న విద్యార్థులకు రక్షణ కరువు అయ్యిందని పలు సంఘాల నాయకులు మొత్తుకున్న అప్పట్లో రాజకీయ వత్తిడి కారణంగా కేసు కనుమరుగైంది.ఈ సంఘటన మరువక ముందే ప్రస్తుతం ఎస్.ఆర్ కాలేజీలో చదువుతున్న విద్యార్థినీ పై దాడి,క్షుద్ర పూజలు జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది.ఈ సంఘటనను కూడా గతంలో లాగే మసిపూసి మారేడుకాయ చేసి తప్పించుకొనేందుకు ఎస్.ఆర్ కాలేజీ యాజమాన్యం ప్రయత్నాలు కొనసాగిస్తుంది.

## ఎస్.ఆర్ కాలేజీలో

# విద్యార్థులకు భద్రత కరువు



ఆర్ఐఓకు విషయాన్ని వివరిస్తున్న సంఘాల నాయకులు ,విద్యార్థినీ తల్లిదండ్రులు

## ప్రజలు సంతృప్తి పొందేలా

# ఫిర్యాదులను పరిష్కరించాలి

- దరఖాస్తును ఓపెన్ చేసి చూడని సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

2లో



సమస్యలను వింటున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

## ముద్దటిమాగి ఆదర్శ పాఠశాలలో మద్యం మత్తులో

# ప్రధానోపాధ్యాయుడు వీరంగం



గాయపడిన విద్యార్థి బాలాజి

- విద్యార్థులను చితకబాదిన వైనం..
- ఆగ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు
- ఈ ప్రదానోపాధ్యాయుడు వద్ద అంటూ
- పాఠశాలకు తాళం వైసిన గ్రామస్తులు
- డిఈఓకు ఫిర్యాదు చేసిన ఎంఈఓ..ప్రధానోపాధ్యాయుడు జయరాజు సస్పెండ్



ముద్దటమాగి ఆదర్శ పాఠశాలకు తాళం వేస్తున్న గ్రామస్తులు

7లో

## ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో

# పరిష్కరించండి



ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల

మిగతా 2లో

సూర్య



# నంద్యాల మున్సిపాలిటీ..బకాయిలు రూ.18కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

నంద్యాల మున్సిపాలిటీలో ఇంటి పన్నుతో పాటు కొలాయి పన్ను బకాయిలు రూ.18 కోట్లు ఉన్నాయి. మంత్రి ఫరూక్ తాజాగా బకాయిలపై అసహనం వ్యక్తం చేసిన విషయం పాఠకులకు విదితమే. బకాయిదారులు పన్నులు చెల్లించి నంద్యాల అభివృద్ధిలో భాగసామ్యులు కావాలని పిలుపునిచ్చారు. నంద్యాల మున్సిపాలిటీలో పేరుకుపోయిన బకాయిలను వసూళ్ళు చేయడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రధానంగా కోర్టు కేసులు బకాయిల వసూళ్లకు అడ్డంకిగామారింది.రూ.లక్షల్లో బకాయిలు ఉన్న బకాయిదారుల నుంచి బకాయిలను వసూళ్లు చేసేందుకు నంద్యాల మున్సిపాలిటీ కోర్టులను ఆశ్రయిస్తున్న నేపథ్యంలో మేజర్ న్యూస్ అందిస్తున్న కథనమిది. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో 48,834 భవనాలు ఉండగా ప్రతీ ఏడాది ఇంటి పన్ను రూ.19,56,62,189 వసూళ్లు చేయాల్సి ఉంటుంది. కొలాయిలు 32,818, మీటర్ రీడింగ్ కొలాయిలు 326 ఉన్నాయి. నీటి పన్ను ప్రతీ ఏడాది రూ.3.5 కోట్లు వసూళ్లు చేయాల్సి ఉంటుంది. నంద్యాల మున్సిపాలిటీలో అక్రమ కొలాయి కనెక్షన్లు పెద్ద ఎత్తున ఉన్నట్లు అధికారుల తనిఖీల్లో బయటపడ్డాయి. గత 10 ఏళ్ళ నుంచి బకాయిలు పేరుకుపోతుండటం నంద్యాల మున్సిపాలిటీపై ఆర్థిక భారాన్ని మోపుతుంది. ప్రస్తుతం బకాయిలు రూ. 5,76,68,693 కోట్లు ఉన్నాయి. ఇప్పటి వరకు ఇంటి పన్ను వసూళు కాగా ఇంకా రూ.7,04,53,226 కోట్లు వసూళ్లు చేయాల్సి ఉంది. పాత బకాయిలు ప్రస్తుతం వసూళ్లు చేయాల్సిన పన్నులు మొత్తం రూ.12,81,21,919 కోట్లు ఉన్నాయి. నంద్యాల మున్సిపాలిటీలోని 42 వార్డులతో పాటు నంద్యాల మున్సిపాలిటీలోని సచివాలయం వార్డులతో కలిపి బకాయిలు కనిపిస్తున్నాయి. ఇంటి పన్ను వసూళులో నంద్యాల మున్సిపల్ కార్యాలయంలోని సచివాలయం 88.38 శాతం వసూలు చేసింది. ఆ తరువాతి స్థానాలను 36వ వార్డు, 4వ వార్డు, దక్కించుకున్నాయి. మొత్తం 43 సచివాలయాల్లో 26 సచివాలయాలు మాత్రమే 50 శాతానికి మించి ఇంటి పన్ను వసూళు చేస్తున్నాయి. మిగిలిన 17 సచివాలయాలు ఇంటి పన్ను వసూళ్లు ఆశించిన స్థాయిలో లేవు. నంద్యాల మున్సిపాలిటీ ఇంటి పన్ను రూ.54 లక్షలపైన ఉన్న ఇద్దరిపైన, రూ.36 లక్షలపైన ఉన్న మరొకరి పైన కోర్టులో కేసులు నమోదు చేసింది. నంద్యాల మున్సిపాలిటీకి రూ. లక్షల్లో బకాయిలు ఉన్న 100 మంది జాబితాను సిద్ధం చేసింది. ఆయా బకాయిదారులతో పాటు ఆయా సంస్థలపై కోర్టులో కేసులు వేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. నంద్యాలలో పేరొందిన సంస్థలతో పాటు పేరొందిన వ్యక్తులు రూ.లక్షల్లో బకాయిలు ఉన్నారు. ఇక కొలాయి పన్ను విషయానికి వస్తే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలలో కొలాయి పన్నులు వసూళు ఆశించిన స్థాయిలో ఉన్నా ధనికులు నివసించే ప్రాంతాలలోనే బకాయిలు రూ.లక్షల్లో ఉన్నాయి. తాజాగా వాణిజ్య సముదాయాల కొలాయి కనెక్షన్లల్లో మీటర్ల నిర్వహణలో నిర్లక్ష్యం బయటపడటంతో ఒకరిపై సస్పెన్షన్ వేటు పడింది. కమర్షియల్ కొలాయిలు ఉన్న ఆయా వాణిజ్య సముదాయాల బకాయిలు రూ.లక్షల్లో ఉన్నాయి.

# ప్రజలు సంతృప్తి పొందేలా ఫిర్యాదులను పరిష్కరించాలి

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ప్రజలు సంతృప్తి పొందేలా ఫిర్యాదులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని అధికారులను ఆదేశించారు. ఎట్ టు వ్యూ ఆప్షన్ కింద హాలహర్వి మండల సర్వేయర్ వద్ద 58 రోజులుగా దరఖాస్తును ఇంత వరకు ఓపెన్ చేసి చూడలేదని సంబంధిత సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలని సర్వే ఏడిని కలెక్టర్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ సంబంధించిన దరఖాస్తు ఏడు రోజులుగా పెండింగ్ లో ఉందని, కార్మిక శాఖ లాగిన్‌లో గత 15 రోజులుగా ఒక దరఖాస్తు ఇంతవరకు ఓపెన్ చేసి చూడలేదని వచ్చే ఒకటి, రెండు అర్జీలు కూడా ఓపెన్ చేసి చూడకపోతే ఎలా కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఓర్వకల్లు తహశీల్దార్ లాగిన్ లో 49 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ ఉందని, డిసిసి బ్యాంకు సిఈఓ లాగిన్ లో 8 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ ఉందని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్‌లకు సంబంధించి కర్నూలు ఆర్డీవో18, పత్తికొండ ఆర్డీఓ వద్ద 12, సబ్ కలెక్టర్ ఆదోని వద్ద 10, వ్యవసాయఅధికారి వద్ద 2, జిల్లా రిజిస్ట్రార్, సివిల్ సప్లైస్ డిఎస్ఓ, డ్వామా వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఇంఛార్జి డిఆర్ఓ బికె.వెంకటేశ్వర్లు, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**కర్నూలు, మేజర్ న్యూస్ :** విజయనగర సామ్రాజ్యాధినేత, పరిపాలన దక్షుడు శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కోరారు. శ్రీకృష్ణదేవరాయల 555 జయంతి సందర్భంగా స్థానిక గౌరీ గోపాల్ హాస్పిటల్ కూడలిలో ఉన్న విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాయల్ అఫిషియల్స్ ప్రొఫెషనల్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయల పరిపాలన కాలం స్వర్ణ యుగమని, ఆయన పాలనను నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకవైపు ప్రజలకు అవసరమైన సాగు,త్రాగునీటి కోసం ఎన్నో చెరువులు తవ్వించిన ఘనత ఆయనకే ఉందన్నారు. అవి నేటికీ వాడుకలో ఉంటూ ఇప్పటి ప్రజల అవసరాలు తీర్చడంలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. అలాగే దేశభాషలందు తెలుగు భాష లెస్స అని తెలుగు జాతి కీర్తిని చాటి చెప్పిన ఘనత కృష్ణదేవరాయలకే దక్కుతుందని టీజీ వెంకటేష్ అన్నారు. రాజ్య ప్రజల సంక్షేమంతో పాటు కళలకు, కళాకారులకు,కవులకుతగిన ప్రాధాన్యతను ఇస్తూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న వ్యక్తి శ్రీకృష్ణదేవరాయలు మాత్రమేనని ఆయన అన్నారు. అటువంటి వ్యక్తి గురించి భావితరాలకు తెలియచేయవలసిన అవసరం ఎంతో ఉందని, అందులో భాగంగా ఆయన సేవలు వివరిస్తూ జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే చేయాలని టీజీ కోరారు. అలాగే కాపు, బలిజ కులస్తులు తమకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని ఎప్పటినుంచో పోరాడుతున్నారని దేశంలో రిజర్వేషన్ డిమాండ్ ఎక్కువగా ఉండటం వల్ల ప్రభుత్వాలు చేయలేకపోతున్నాయని టీజీ తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ ఒక నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ డిప్యూటీ ముఖ్యమంత్రి కావడంవల్ల కాపు, బలిజ కులస్తులకు ప్రత్యేకమైన గుర్తింపు లభించింది అన్నారు. దీనివల్ల ఈ కులాలు ప్రజలు అభివృద్ధి చిందేందుకు ఎంతో దోహదం చేస్తుందని టీజీ అన్నారు. నగరంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుకు కొన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ వాటిని అధికమించి ఏర్పాటు చేసుకోగలిగామని, భవిష్యత్తులో ఈ విగ్రహానికి మండపం ఏర్పాటుకు తన వంతుగా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాయల్ అఫిషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ వై సత్యనారాయణ, ఆర్జా రామకృష్ణ, కోనేటి చంద్రబాబు, చింతలపల్లి రామకృష్ణ, కోనేటి వెంకటేశ్వర్లు, మాజీ డిప్యూటీ రామనాథ్, వెంకటేశ్వరరావు, కొట్టే చెన్నయ్య, విజయలక్ష్మి, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పపాటు జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. మండల, డివిజన్, మున్సిపల్ స్థాయిలో జరిగిన పిజిఆర్ఎస్ మినిట్స్ సీఎంఓ పిజిఆర్ఎస్ గ్రూపులో నోడల్ అధికారికి పోస్ట్ చేయాలన్నారు. రీ సర్వే గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి నిర్ణీత వ్యవధిలోగా పరిష్కరించడంతో పాటు ఆడిట్ చేయాలన్నారు. జిల్లాలో ఇంకా 1514 దరఖాస్తులను వ్యూ చేయలేదని 40 దరఖాస్తులు రీ ఓపెన్ అయ్యాయని 27 సీఎంఓ దరఖాస్తులు కూడా రీ ఓపెన్ అయ్యాయని వీటన్నింటిని తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో నమోదు చేయని 15వేల ఎకరాలను వారం రోజులలో నమోదు చేసి తహశీల్దార్, ఆర్డీవో లాగిన్‌ల నుంచి పంపాలన్నారు. 189 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

# ఎస్.ఆర్ కాలేజీలో విద్యార్థులకు భద్రత కరువు

(మొదటి పేజీ తరువాయి)

సున్నిపెంట గ్రామానికి చెందిన ఓవిద్యార్థినీ మణికట్టు దగ్గర చేయిని కోసి, జుట్టును కత్తిరించారు. ఈ నెల 26న రాత్రి 11:30 గంటల సమయంలో విద్యార్థిని తన రూమ్‌లో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఆమె రూమ్ లోకి చొరబడి విద్యార్థిని జుట్టుని కట్ చేసి, పదునైన కత్తితో చెయ్యిని కోసి అమ్మాయి నిద్రలో నుంచి లేస్తున్న సమయంలో పరారయ్యారు. తర్వాత అమ్మాయి గట్టిగా అరవడంతో యాజమాన్యం వచ్చినా కూడా సరిగ్గా పట్టించుకోలేదని సమాచారం. ఇంత తంతు జరిగిన కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులకు కూడా పరిస్థితిని సోమవారం మధ్యాహ్నం వరకు తెలియజేయకుండాఉండడంఆశ్చర్యకరం..?మరో విద్యార్థి ద్వారా సమాచారం తెలుసుకున్న విద్యార్థినీ తల్లిదండ్రులు వెంటనే కళాశాలకు వచ్చి ఇదేంటని ప్రశ్నించడంతో తల్లిదండ్రులను కూడా నచ్చ చెప్పి సమస్యను సద్దు మణిగించేలా ప్రయత్నం చేయడం జరిగిందని సమాచారం.ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు కళాశాల వద్దకు వెళ్లి ఇది ఏంటని ప్రశ్నిస్తే సరైన సమాధానం కూడా చెప్పకుండా యాజమాన్యం తప్పించుకున్నారు.దీంతో విద్యార్థినీ తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు మహిళా సంఘం నాయకులు జిల్లా ఆర్ఐఓ గురువయ్యశెట్టిను కలిసి కళాశాలలో జరిగిన సంఘటనను వివరించి ఆయన దృష్టికి తెలియజేశారు.దీనికి స్పందించిన ఆర్ఐఓ గురువయ్యశెట్టి కళాశాల పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థి సంఘాలు మహిళా సంఘం కలిసి కళాశాల వద్ద రోడ్డుమీద ధర్నా నిర్వహించారు. ఎస్. ఆర్ విద్యాసంస్థలను రద్దు చేసి యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినీలకు రక్షణ కల్పించాలి. దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం కళాశాల పై దాడి నిర్వహించి,కళాశాలలో అద్దాలను , టెబుల్లను ధ్వంసం చేశారు.విషయం తెలుసుకున్న తాలుకా పోలీసులు వారికి సర్దిచెప్పి జరిగిన విషయం పై ఫిర్యాదు చేయండి చర్యలు తీసుకుంటామని పంపించి వేశారు.దీంతో సంఘాల నాయకులు విద్యార్థినీ తల్లిదండ్రులు తాలుకా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు.అంతలోనే కళాశాల యాజమాన్యం విద్యార్థినీనీ, విద్యార్థినీ తల్లిదండ్రులను స్టేషన్‌లో వెళ్లి కేసు నమోదు చేయకుండా అడ్డుపడి వారికి సర్దిచెప్పి వారిని పోలీస్ స్టేషన్ నుండి పంపించేశారు.అయితే విద్యార్థి సంఘం నాయకులు,ఐద్వా సంఘం నాయకులు వత్తిడి పెట్టడంతో కళాశాలయాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని తాలుకా సిఐ శ్రీధర్‌కు ఫిర్యాదు చేయడంతో కళాశాల జోనల్ ఇంఛార్జీ రఘువీర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. తల్లిదండ్రులు కానీ ఆర్ఐఓ కానీ ఫిర్యాదు చేస్తే కళాశాల యాజమాన్యం పై కేసు నమోదు చేస్తామని తాలుకా పోలీసులు తెలిపినట్లు సమాచారం. ఎస్.ఆర్.కళాశాలలో విద్యార్థుల పై ఈ విధంగా సంఘటనలు జరుగుతున్న యాజమాన్యం మాత్రం తమను తాము కాపాడుకొనే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తూ..బాధిత విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను సర్దిచెప్పి వారికి డబ్బు ఆశను చూపించి సమస్యలు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాకుండా చూసుకుంటు తప్పించుకోవడం పరపాటిగా మారిందని..గతంలో జరిగిన విద్యార్థి ఆత్మహత్యలోనూ ఇప్పుడు జరిగిన విద్యార్థినీ పై దాడి విషయంలోనూ విద్యార్థుల తల్లిదండ్రులకు డబ్బు ఆశ చూపించి ఎస్.ఆర్ కళాశాల యాజమాన్యం తప్పించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.దీని పై జిల్లా కలెక్టర్,ఆర్ఐఓ ఏ విధంగా స్పందిస్తారో.. ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.. ఏదిఏమైనా తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కళాశాలలలో ,హాస్టళ్లలలో చదువులు చదివిస్తున్న తల్లిదండ్రులకు ఇలాంటి సంఘటనలు నిరాశను ,భయాన్ని కల్పిస్తున్నాయి.దూర ప్రదేశాల నుండి వచ్చి చదువుతున్న విద్యార్థులకు,విద్యార్థుల తల్లిదండ్రులకు ధైర్యం కల్పించే విధంగా ప్రభుత్వం ,అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు,సంఘాల నాయకులు కోరుతున్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణమ్మ, అలివేలమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్ నగర ఉపాధ్యక్షులు అబుబక్కర్, ఐద్వా జిల్లా నాయకులు పద్మ, విద్యార్థిని బంధువులు తదితరులు పాల్గొన్నారు.





కళాశాలలో అద్దాలు పగిలిన దృశ్యాలు





సిఐ శ్రీధర్‌కు ఫిర్యాదు చుస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

# పాఠశాలపై చర్యలు తీసుకుంటాం

● నివేదికను జిల్లా అధికారులకు పంపించాం

**కోసిగి మేజర్ న్యూస్:** గణతంత్రదినోత్సవం వేడుకలను నిర్లక్ష్యంచేసిన మౌంట్‌కార్మెల్ పాఠశాలపై చర్యలు తీసుకునేందుకు జిల్లా అధికారులకు నివేదిక పంపించామని విద్యాధికారి శోభారాణి తెలిపారు. సోమవారం ఎంఆర్‌సి భవనంలో ప్రైవేటుపాఠశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా పాఠశాల నడపాలన్నారు. ఇష్టానుసారంగా వ్యవహరించి అధిక ఫీజులు, విద్యార్థుల వేదింపులు వంటివాటికి పాల్పడితే కఠినచర్యలు తప్పవన్నారు. అలాగే మౌంట్‌కార్మెల్ పాఠశాల యాజమాన్యం గణతంత్రదినోత్సవ వేడుకలు చేయకపోవడంపై ప్రిన్సిపాల్‌ను గట్టిగా మందలించారు. దేశభక్తికి సంబంధించిన కార్యక్రమాలను పాఠశాలలో చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇలాంటివి మళ్ళీ పునరావృతం అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడమన్నారు. కావున ప్రైవేటు పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు మంచి చదువు, సంప్రదాయాలు నేర్పించాలని సూచించారు.

**మౌంట్‌కార్మెల్ పాఠశాలపై చర్యలు తీసుకోండి:** కోసిగి మండలంలోని మౌంట్ కార్మెల్ పాఠశాలలో గణతంత్రదినోత్సవాన్ని నిర్లక్ష్యంగా జరిపిన పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని


విద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థిసంఘాల నాయకులు

విద్యార్థిసంఘాల నాయకులు విద్యాధికారి శోభారాణికి వినిపత్రం అందజేశారు. విద్యార్థిసంఘం నాయకులు శేఖర్‌నాయుడు, ఉదయ్, సురేంద్ర, నరసింహారెడ్డి, కృష్ణ, సోమశేఖర్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడు గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలన్నారు. అయితే మౌంట్‌కార్మెల్ పాఠశాల వేడుకలు జరుపుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తూ భారత రాజ్యాంగాన్ని అవమాన పరిచారన్నారు. గణతంత్రదినోత్సవం అయితే మాకేంటి..? మా పాఠశాల పద్దతుల ప్రకారమే ఏదైనా చేస్తామని పాఠశాల యాజమాన్యం జాతీయ పథకాన్ని ఎగురవేయడంలో అవమానపరడంలో కఠిచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామన్న, వినోద్, సాయి, కుమార్ పాల్గొన్నారు.

# నర్సాపురంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం


పశువులకు నట్టల నివారణ మందులు వేస్తున్న నాయకులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరానికి ముఖ్య అతిధిగా హాజరైన కర్నూలు జిల్లా గొర్రెలు, మేకల సహకార సంఘం చైర్మన్ కురువ అనుగొండ శ్రీనివాసులు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నట్టల నివారణ మందులను గొర్రెలకు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి జీవాలకు వచ్చే డివార్మింగ్ మందులను గొర్రెలు, మేకల కాపరులకు వెనువెంటనే అందించాలని తెలిపారు. గొర్రెలు, మేకలకు ఇన్సురెన్స్‌ను చేయించాలని అధికారులకు తెలిపారు. గొర్రెల కాపరులు, రైతులు అధికారులకు కూడా సహకరించాలని పేర్కొన్నారు. అలాగే కల్లూరు సహాయ సంచాలకులు డాక్టర్ పార్ధసారధి పశుఆరోగ్య శిబిరంలో పాల్గొని దూడలకు, పెద్ద పశువులకు ప్రథమ చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ స్వాతి, డాక్టర్ శాంతాలత, నరసాపురం గొర్రెలు, మేకల సొసైటీ సంఘం అధ్యక్షులు కే.రాజశేఖర్, ఎస్.బోయినపల్లి గొర్రెలు, మేకల సొసైటీ సంఘం అధ్యక్షులు లక్ష్మన్న, గోవర్ధనగిరి సొసైటీ అధ్యక్షులు పుల్లయ్య, రామళ్ళకోట సొసైటీ అధ్యక్షులు లింగన్న, పుల్లగుమ్మి సొసైటీ అధ్యక్షులు రామాంజినేయులు, నర్సాపురం గ్రామ నాయకులు, మాజీ సర్పంచ్ రాముడు, వెంకటేశ్వర్లుగౌడ్, గొర్రెలకాపరులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ దేవరాయల జయంతి


దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఆంధ్రబోజ్యులు, సాహిత్యంలోనూ, సమరంలోనూ సార్వభౌమ్యుడిగా పేరుపొందిన విజయనగర సామ్రాజ్య అధినేత శ్రీకృష్ణ దేవరాయల 555 జయంతిని మండల కేంద్రంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. దేవరాయల విగ్రహానికి పాలతో అభిషేకం చేసి పూలమాలలతో అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నడిపి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తెలుగువారి కీర్తి ప్రతి ష్టలను దేశానికి తెలియజెప్పిన మహావీరుడు రాయలవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు వెంకట స్వామి, కోశాధికారి నడిపి సుబ్బయ్య, ఉపాధ్యక్షుడు బళ్ళారి హుసేనయ్య, గౌరవ సలహాదారుడు కమతం చిన్నరాముడు, ఉయ్యలవాడ నీటి సంఘం అధ్యక్షుడు చిన్న వెంకటసుబ్బయ్య, సూరా నరసింహుడు, చింతా నాగరాజు, సూరా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు నాంది యువగళం పాదయాత్ర


కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న కూటమి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం టిడిపి కార్యాలయం నందు నాయకులు కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, మాజీ డిసిఎంఎస్ లక్కసాగరం లక్ష్మిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఓబులాపురం శేషిరెడ్డిలు మాట్లాడుతూ సుపరిపాలనకు నాంది పలుకుతు గత రెండు సంవత్సరాల క్రితం ఇదే రోజు యువగళం పాదయాత్ర పేరుతో మంత్రి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాల క్రితం వైయస్ఆర్‌సిపి పాలనలో వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి, అరాచకాలు కూల్చివేయడాలు, టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధించడం చూసి తట్టుకోలేక యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజల ముందుకు వచ్చి నేనున్నానంటూ కార్యకర్తలకు మనోధైర్యానింపి అండగా నేనుంటానంటూ భరోసా కల్పించారని పేర్కొన్నారు. చెప్పినట్టుగానే రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని, వైయస్ఆర్‌సిపి ప్రభుత్వంలో నష్టపోయిన కుటుంబాలకు న్యాయం చేకూర్చుతూ ప్రజల మన్నలనను పొందుతున్న నారా లోకేష్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓంప్రకాష్, గోసానిపల్లె శ్రీరాములు, వెంకటాపురం పెద్దయ్య, నాయకులు, పాల్గొన్నారు.

# ఎంఆర్‌పీఎస్ పోరాటాలకు దక్కిన గౌరవం పద్మశ్రీ



**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బడుగు, బలహీన వర్గాల తరుపున గత 30 సంవత్సరాల నుంచి నిరంతరం పోరాటం చేస్తున్న ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం ఆయన చేసిన సేవలను గురించి పద్మశ్రీ అవార్డుకు ఎంపీక చేయడం ఎంతో ఆనందదాయకమని ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల వెంకటసుబ్బన్న పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన బండిఆత్మకూరు బస్టాండ్ ఆవరణంలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూల వెంకటసుబ్బన్న మాట్లాడుతూ పోరాటాల పులిబిడ్డ, అనగారినవర్గాల పేదల కోసం నిరంతరం పాటుపడే మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం ఎంతో గౌరవంగా ఉందని అన్నారు. జాతి కోసం ఆయన ఏనలేని సేవలు చేశారని అన్నారు. ఆయన సేవలు గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, జాలి దశరథుడు, సుబ్బరాయుడు, గోపాల్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోండి : మాజీ ఎంపిపి


కందుల కొనుగోళ్ళను ప్రారంభించిన మాజీ ఎంపిపి టి.శ్రీనివాసులు, అధికారిణి శరణ్య

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** మండలంలోని రైతులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కందుల కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని కందులను గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని మాజీ ఎంపిపి, మండల టిడిపి సీనియర్ నాయకులు తొప్పెల శ్రీనివాసులు అన్నారు. డిసిఎంఎస్ మేనేజర్ శరణ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్యాపిలి పట్టణంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కావున ప్రతి రైతు సచివాలయంలో రిజిష్టర్ చేయించుకొని, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర రూ.7,550లుగా అమ్ముకోవాల్సిందిగా రైతులను కోరారు. అదేవిధంగా తూకాలలో ఎలాంటి అవకతవకలు లేకుండా కొనగోలు చేస్తారని, దళారుల చేత రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పంట కోత ప్రయోగాలను పరిశీలన



**కోవెలకుంట్ల, మేజ ర్‌న్యూస్ :** కోవెలకు ంట్ల మండల ంలోని రేవనూరు గ్రామం లో జిల్లా వ్యవసా యాధికారి మురళీ కృష్ణ, ఏవో నిరంజ న్ సోమవారం పంట కోత ప్రయోగాలను పరిశీలించా రు. శనగ దిగుబడి 5.3 క్వింటాళ్లు రికార్డు అయిం దని, జిల్లాలోని రైతులందరూ రబీలో సాగు చేసిన పంటలన్నింటికి పంట నమోదు చేసుకోవాలని అన్నారు. వ్యవసాయ సంక్షేమ పథకాలు అందాలంటే రైతులు తప్పని సరిగా పంట నమోదుపైనే ఆధారపడి ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు. కంది సాగు చేసిన రైతులు రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి మద్దతు ధరతో కందులు అమ్ముకునేందుకు రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.7550 కొనుగోలు చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు సుధాకర్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# కొలను భారతిలో చిన్నారులకు అక్షరాభ్యాసములు



**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** చదువుల తల్లి సరస్వతి క్షేత్రమైన కొలను భారతి పుణ్యక్షేత్రంలో అక్షరాభ్యాస కార్యక్రములు నిర్వహించారు. సోమవారం క్షేత్రంలో సరస్వతి అమ్మవారి ముందు పలువురు చిన్నారులకు భీజాక్షరాలు దిద్దించి అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సరస్వతి అమ్మవారికి చారుగోషిని నదీ జలాలచే అభిషేకించారు. అనంతరం కుంకుమార్చన, పుష్పార్చన, తదితర విశేష పూజలు చేశారు. ప్రత్యేక పూలతో అమ్మవారిని అలంకరించారు. సప్తశివాలయాల్లోనూ పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వసంత పంచమి ఫిబ్రవరి 2న జరుగుతుండటంతో క్షేత్రంలో పలు ఏర్పాట్లు చేస్తున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న డి ఫౌండేషన్ చైర్మెన్ దినేష్

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో అప్పుల బాధ తాళలేక పురుగుల మందు ఆత్మహత్య చేసుకున్న రైతు మస్తాన్ మృతదేహానికి డి ఫౌండేషన్ చైర్మెన్ దినేష్ నివాళులు అర్పించారు. మస్తాన్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం దినేష్ మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా డి ఫౌండేషన్ ముందుంటుందని అన్నారు. మస్తాన్ కుటుంబానికి ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. హుస్సేన్ బాషా, శ్రీనివాసులు, సురేష్, చుక్క రాజు, వెంకటరమణ, పాల్గొన్నారు.

# రసాయన ఎరువులు అధికంగా వాడరాదు



రైతులకు అవగాహన కల్పిస్తున్న కంపెనీ ప్రతినిధులు

అవుకుమేజర్,న్యూస్‌: రైతులు రసాయన ఎరువులు అధికంగా వాడరాదని నవ భారత్ ఫర్టిలైజర్స్ ఫీల్డ్ ఆఫీసర్ క్రిష్ణమూర్తి అన్నారు. సోమవారం మండలం లోని సింగనపల్లి, సుంకేసుల గ్రామాల్లో ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల సాగులో రైతులు రసాయన ఎరు వులు వాడకాన్ని తగ్గించి సేంద్రీయ మరియు జీవన ఎరువులను ఎక్కువగా వాడాలని అన్నారు. రసాయన ఎరువులు అధికంగా వాడటం వలన ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతాయని అన్నారు. క్రమక్రమంగా భూమిలో భూసా రం తసిగ్గిపోయి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుందని అన్నారు. పర్యావరణ కాలుష్యం పెరుగుతుం దని అన్నారు. సేంద్రీయ ఎరువులు మరియు జీవన ఎరు వులను వాడటం వలన పెట్టుబడి తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. నవభారత్ ఫర్టిలైజర్స్ వారు రైతులకు అందించే సేంద్రీయ ఎరువులు అధిక పూత మరియు దిగుబడులు అందిస్తాయని అన్నారు.

## యర్రగుంట్లలోనూ ఫాగింగ్ చేయండి

– దోమలతో

అల్లాడుతున్న గ్రామ ప్రజలు

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ మధ్యనే ఫాగింగ్ చేయడం జరిగింది. యర్రగుంట్ల గ్రామంలోనూ ఫాగింగ్ చేసి దోమలను అరికట్టాలని గ్రామ ప్రజలు అధికా రులను కోరుతున్నారు. గ్రామాల్లో వరి నాట్లు వేయడం, వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు అధికమ య్యాయని ఈ దోమలను అరికట్టాలంటే వారంలో కనీసం మూడు లేదా నాలుగు రోజులైనా ఫాగింగ్ చేయాలని ప్రజలు పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరారు.

## చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు యాదవ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం బీసీ భవన్ నందు బీసీ కార్యావర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్రం మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి బీసీలకు అన్ని కులాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా ఎదగడానికి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఉద్యమాల ఫలితంగానే సీఎం చంద్రబాబు బీసీలకు రక్షణ చట్టం తెచ్చారని అన్నారు. అలాగే బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రూ.37 వేల కోట్లు ఇస్తానని సీఎం అన్నారని అన్నారు. బీసీ భవన్ నిర్మిస్తానని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల్లో 24 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని, టీడీపీ ప్రభుత్వం 34 శాతం కల్పిస్తామని తెలిపారని అన్నారు. బీసీల అభివృద్ధికి పాటుపడుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీల డిమాండ్‌ను కూటమి ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా శాసన సభలో తీర్మాణం చేసి పార్లమెంట్‌కు పంపించాలని కోరినట్లు నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు విజయగౌరి, బాలచంద్రుడు, కుమ్మరి ప్రసాద్, గోవిందనాయుడు, గుర్రప్ప, ఆత్మకూరు నియోజకవర్గం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్, నందికోట్కూరు నియోజకవర్గ అధ్యక్షుడు యాదవ్, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ ఆసిస్టెంట్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** ఆలూరు మండలం అరికెర గ్రామం ఉపాధి పీల్డ్ ఆసిస్టెంట్ కురవ బండారి ఈరన్నను దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సంగోళ్ళి రాయణ్ణ సేన ఆలూరు తాలూక కన్వీనర్ పరసల ఉమేశ్,తాలూక ప్రధాన కార్యదర్శి మంజునాథ్‌గౌడ్ డిమాండ్ చేశారు.ఆదివారం వారు మాట్లాడుతు రాజకీయ ఆధిపత్య ఫోరులో భాగంగా ఈరన్న దారుణ హత్యకు గురైయ్యారని అన్నారు.పీల్డ్ ఆసిసెంట్‌కు రాజినామా చేస్తానని చెప్పిన కూడా ఇలా మనిషి ప్రాణం తీయడం ఎంతవరకు సమంజసం కాదన్నారు.హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి వారి కుటుంభంలో ఒకరికి ఉద్యోగం కల్పించి వారి కుటుంభానికి రూ.కోటిని ఆర్థిక సహాయం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిన్న,ఉపాధ్యక్షుడు శ్రీకాంత్,కార్యవర్గ సభ్యులు ముక్కర భీమేశ్,వెంకటేశ్,రేవన్న,విజయ్,సంతోశ్,మల్లయ్య,గాదిలింగ పాల్గోన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

## సీయం నారా చంద్రబాబుతోనే పరిశ్రమల స్థాపన సాధ్యం

● ఏపిఎస్ఎస్‌డిసిఎల్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



మాట్లాడుతున్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన సాధ్యపడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సిఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం అయిందని, వరల్డ్ ఎకనామిక్ ఫారం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటీని పరిచయం చేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. నేడు మరో ఇన్నోవేషన్‌కు చంద్రబాబు శ్రీకారం చుట్టారని, ఏఐ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో బేటీ అయ్యారన్నారు. ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం గల దేశాల్లో మన దేశాన్ని ఆగ్రగామిగా నిలిపారని, పిలుపునివ్వడంతోపాటు తెలుగువాడి ప్రతిభను మరోసారి పరిచయం చేసేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా ఎముకలను కొరికే చలిని(–6డిగ్రీలు)సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడి వీధుల్లో సిఎం చంద్రబాబు, ఐటి మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న అపార వనరులు మౌళిక సదుపాయాలు అత్యుత్తమ పాలసీల గురించి పారిశ్రామికవేత్తలకు వివరించి పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అణువైన రాష్ట్రమని ఆహ్వానించారు. బేటి అయిన ప్రతి పారిశ్రామికవేత్త తమ ఎగ్జిక్యూటివ్ మెంబర్లతో చర్చించి తప్పకుండా రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెడతామని సానుకూలంగా స్పందించారన్నారు. చంద్రబాబు విజన్‌కు మెచ్చి అమలు చేస్తున్న పాలసీలకు ఆకర్షితులై అనేక దేశవిదేశి కంపెనీలు, దిగ్గజ పారిశ్రామికవేత్తలు నేడు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నారన్నారు. 2019లో వైకాపా వచ్చాక బ్రాండ్ ఏపిగా ఉన్న మన రాష్ట్రాన్ని బిల్డప్ ఏపిగా జగన్‌రెడ్డి మారిస్తే తిరిగి సన్‌రైజ్ ఏపిగా నేడు చంద్రబాబు మార్చారు. టిసిఎస్, బిపిసిఎల్, రిలయన్స్, గ్రీన్‌కో, ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్, పీపుల్ టెక్ వంటి ఎన్నో పరిశ్రమలు ఇప్పటికే మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతున్నాయన్నారు. చంద్రబాబు పాలనలో పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలు స్థాపించేందుకు ఆంధ్రప్రదేశ్ స్వర్గదామిగా మారిందన్నారు.

## కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసిన వైద్యాధికారి



పాఠశాలలో సిబ్బందితో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ కాంతారావు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని తిమ్మాపురం కస్తూరిబా పాఠశాలను నంద్యాల జిల్లా స్కూల్ హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ కాంతారావు తనిఖీ చేశారు. సోమవారం ఆయన పాఠశాలలో విద్యార్థులకు వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు. వంట గదిని పరిశీలించి పరిసరాల శుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పాఠశాల సిబ్బందికి తగు సూచనలు, సలహాలు జారీ చేశారు. విద్యార్థులతో పలు అంశాలపై చర్చించారు. వీరి వెంట పీహెచ్‌ఎన్ అమీనాబీ, ఏఎన్‌ఎం భార్గవి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## 15 రోజులపాటు యోగా శిక్షణా కార్యక్రమం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** 15రోజులపాటు యోగా శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ జాతీయ కార్యక్రమంలో భాగంగా నిర్వహించ బడుతుంది ఫిబ్రవరి 11వ తేదీన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ సుజాత పాల్గొనడం జరిగింది. బనగానపల్లె బేతంచెర్ల మండలాలకు చెందిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు డాక్టర్ వీరం మురళీధర్ రెడ్డి శిక్షణను ఇవ్వనున్నారు. 15రోజుల్లో యోగా యొక్క ప్రాముఖ్యత ఇంటర్నేషనల్ యోగా డే యొక్క విశిష్టత యోగాసనాలు, ఉపయోగాలు ఆధునిక యుగంలో యోగా వలన దీర్ఘకాలికమైనటువంటి వ్యాధులను నిర్మూలించడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని గ్రామాలలో ఉన్నటువంటి పేదల దగ్గరకు వెళ్లి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వారి సేవలను కొనసాగిస్తారని అదే విధంగా యోగా వలన వివిధ రకాలైనటువంటి వ్యాధులు రాకుండా యోగా రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చున్నారు. డాక్టర్ సుజాత మాట్లాడుతూ స్వతాహాగా తాము యోగా చేస్తున్నామని తాను బరువు కూడా తగ్గానని ఏ ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా ఉపయోగం అనే విషయాలు ప్రజల దగ్గరకు చేరవేయాలని తెలిపారు.



యోగా శిక్షణను ఇస్తున్న దృశ్యం

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్యూచర్ కోడర్స్ కార్యక్రమం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో వెలెన్స్ లైఫ్ స్కీల్స్ ఇంటర్నేషనల్ ప్రైవేటు లిమిటెడ సహకారంతో ఫ్యూచర్ కోడర్స్ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ సుబ్రహ్మణ్యం సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు రిసోర్స్ పర్సన్ సతీష్, కెరీర్ డెవలప్‌మెంట్ సెల్ హెచ్‌వోడీ జె.డేవిడ్ సుకీర్తి కుమార్, ఇన్‌చార్జి పి.సురేంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఫ్యూచర్ కోడర్స్ యాన్ ఇంటెన్సివ్ సర్టిఫికేషన్ ఇన్ ప్రొగ్రామింగ్ అండ్ కోడింగ్ స్కిల్స్ ద్వారా నేటి తరం విద్యార్థులకు కోడింగ్ యొక్క ప్రాముఖ్యత తెలుస్తుందని అన్నారు. కోడింగ్ నేర్చుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలు, దాని ద్వారా అధిక ప్యాకేజీతో ఉద్యోగం పొందడానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం

సూర్య



# అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందుల్లో ఏడు గ్రామాలు ప్రజలు

◆ కలెక్టర్‌కు వినతిపత్రం అందించినా చర్యలు శూన్యం

◆ పారుమంచాల వద్ద యూ టర్న్ నిర్మించాలని రాస్తా రోకో ..



రాస్తా రోకో నిర్వహిస్తున్న ప్రజలు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జాతీయ రహదారి 34సి అధికారుల నిర్లక్ష్యంతో జూపాడుబంగ్లా మండల పరిధిలోని పారుమంచాల క్రాస్ రోడ్డు నుంచి వెళ్లే ఏడు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి కారణం పారుమంచాల క్రాస్ రోడ్డు వద్ద యూ టర్న్‌ను నేషనల్ హైవే అధికారులు ఏర్పాటు చేయకపోవడమేనని పారుమంచాల, తూడిచెర్ల, వాడాల, మద్దూరు, తదితర గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందించారు. యూ టర్న్ లేకపోతే రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని కలెక్టర్‌కు విన్నవించారు. వినతిపత్రం అందించినా ఎలాంటి స్పందన రాకపోవడంతో సోమవారం పారుమంచాల సర్పంచు మాదవరం ప్రకాశం, తూడిచెర్ల గ్రామ సర్పంచు బాల మద్దిలేటి, సిపిఎం మండల కన్వీనర్ కర్ణ ఆధ్వర్యంలో జాతీయ రహదారి 34సి పారుమంచాల క్రాస్ రోడ్డు వద్ద రాస్తా రోకోను నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లే సమయం కావడంతో రాస్తా రోకో వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతార ని జూపాడుబంగ్లా ఎస్సై లక్ష్మీనారాయణ రాస్తా రోకో వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఎన్‌హెచ్ 34సి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వారికి వివరించారు. సమస్యను పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తామని అధికారులు చెప్పారని రాస్తా రోకో నిర్వహిస్తున్న వారికి తెలిపారు. గతంలో జిల్లా కలెక్టర్, జాతీయ



ఎస్సైతో మాట్లాడుతున్న గ్రామ ప్రజలు

రహదారి 34సి పిడి అధికారికి, నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు సమస్యను తెలిపి వినతిపత్రం అందించామని మాకు న్యాయం చేయాలని కోరారు. యూ టర్న్ ఏర్పాటు చేయకపోతే ఏడు గ్రామాల ప్రజలు, ప్రభుత్వ బస్సులు దాదాపు 3 కిలో మీటర్లు తిరిగి రావాల్సి వస్తుందని తెలిపారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఎస్సై హామీ ఇవ్వడంతో రాస్తా రోకో విరమించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేవ సహాయం, రసూల్, కరీముల్లా, బీజేపీ నాయకులు రామచంద్రుడు, గ్రామాల ప్రజలు లోకా రెడ్డి, శ్రీను, నారాయణ, రవి, ప్రకాష్, రాజు, ఆటో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న ఏపిఓ మద్దేశ్వరమ్మ



జిల్లా ఎస్‌పి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న ఏపిఓ మద్దేశ్వరమ్మ

**డోన్, మేజర్‌న్యూస్:** 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఈనెల 26వ తేది ఆదివారం జిల్లా ఎస్‌పి ఆదిరాజ్‌సింగ్ రాణా చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకోవడం పట్ల ఏపిఓ మద్దేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఉత్తమ సేవలకు గాను ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రశంస పత్రాన్ని పొందడంతో ప్రజలకు సేవలు చేయడానికి మరింత బాధ్యత పెరిగిందన్నారు.

# రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** భారతీయ రజక విద్యా సేవా సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్‌ను టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండీ ఫయాజ్ ఆవిష్కరించారు. సోమవారం పట్టణంలోని విశ్రాంతి భవన్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర టీడీపీ యువనాయకుడు ఎన్ఎండీ ఫయాజ్ హాజరై ఆవిష్కరించి మాట్లాడారు. రజకుల అభివృద్ధికి టీడీపీ అనేక పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని అన్నారు. తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని భరోసా ఇచ్చారు. అనంతరం రజక సంఘం అభివృద్ధికి, పాటుపడిన నా యకులను ఘనంగా సన్మానించారు. మద్దయ్య, నరసింహులు, రాము, శేఖర్, వెంకటేశ్వర్లు, పెద్దయ్య, సుబ్బరాయుడు, పాల్గొన్నారు.

# బి.సి ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న టంగుటూరు శీనయ్య

**బనగానపల్లెమేజర్,న్యూస్:** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగా అందరం కలిసి పనిచేద్దామని ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగాల అధ్యక్షుడు టంగుటూరు శీనయ్య పేర్కొన్నారు. సోమవారంనాడు పట్టణంలోని మార్కెట్‌యార్డు సమీపంలో మండీ మర్చంట్ కార్యాలయంలో యూనియన్ నాయకులతో టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి బి.సి ఇందిరమ్మ ఒక మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలన్న సంకల్పంతో ఎవ్వరినీ విమర్శించకుండా ఒప్పించే విధంగా సమావేశాలను నిర్వహించి జనవరి 15వ తేదీ నుండి అన్ని వ్యాపార సంస్థలు ప్లాస్టిక్‌ను అమ్మకుండా , వాడకుండా బనగానపల్లెను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడానికి ముందడుగు వేశారు. కానీ ఇంకా కొన్నిచోట్ల ప్లాస్టిక్‌ను వాడుతున్నారని టంగుటూరు శీనయ్య తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలని ప్రజలు క్యాన్సర్ బారిన పడకుండా కాపాడాలని వారు తెలిపారు. రాజకీయాలలో పదవి శాస్వతం కాదని తెలుసుకున్న కుటుంబం బి.సి కుటుంబమేనని అందుచేత అనునిత్యం ప్రజల క్షేమం కోరుతున్నారని తెలిపారు. బనగానపల్లె పట్టణంలో సొంత ఖర్చులతో మొక్కలు నాటడానికి కూడా కుండీలు తెప్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండీ మర్చంట్ అసోషియేషన్ అద్యక్షుడు శ్రావన్, మెడికల్ వ్యాపార అద్యక్షుడు బొంతల ఫణీంద్ర, హోటల్ యాజమాన్య అద్యక్షుడు హైదర్, క్యాట్ మర్చంట్ అద్యక్షులు గుండా రవి, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాద్యక్షుడు భరతుడు, బత్తుల భాస్కర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది నాగేందర్ రెడ్డి, మల్లారెడ్డి, కాసుల జంగంశెట్టి, ఖాదర్, తలారి తిరుమలయ్య, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# పేరేడ్ వేడుకల్లో పాల్గొన్న అర్లబండ విద్యార్థులు



విద్యార్థులను సన్మానిస్తున్న గ్రామ సర్పంచ్, పాఠశాల సిబ్బంది

**కోసిగి మేజర్ న్యూస్:** కర్నూల్లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అర్లబండ గ్రామానికి చెందిన విద్యార్థులు పేరేడ్ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లికార్జున, హెచ్ఎం మల్లప్ప మాట్లాడుతూ మారుమూల గ్రామామైన అర్లబండ గ్రామం నుండి జిల్లాలో జరిగిన గణతంత్ర దినోత్సవ పేరేడ్ వేడుకలకు విద్యార్థిని, విద్యార్థులు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఈ పేరేడ్ వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి గ్రామానికి, పాఠశాలకు మంచిపేరు తీసుకురావడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు పాల్గొనడం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ విద్యార్థులకు ఇలాంటి ప్రతిభ కబర్చేందుకు శిక్షణ ఇచ్చిన పి.ఈ.టి. గంగాధర్‌కు ప్రత్యేక అభినందలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, యస్ఎంసి చైర్మెన్‌లు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కృష్ణ, నిత్యానంద, రామాంజినేయులు, మర్రిస్వామి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించాలి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయుసీ నాయకులు

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దూదేకొండ గ్రామంలో కొత్తపల్లికెళ్లే రోడ్డు సైడ్ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఏఐటీయుసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంఠయ్య, రంగన్నలు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ, కాలనీలో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసిన తాగునీరు సరఫరా కావడం లేదని, అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి తహశీల్దార్ రమేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు రాజప్ప, కాలనీవాసులు, ఎల్లప్ప, రఫీ, హుస్సేన్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతులమీదుగా దస్తగిరికి ఉత్తమ అవార్డు

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అవార్డు జిల్లా కలెక్టర్ రంజిత్ బాష చేతుల మీదుగా ఎంపిడిఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ దస్తగిరి అవార్డు అందు కున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు రావడం ఎంతో సంతోషకరమన్నారు. జూనియర్ అసిస్టెంట్ దస్తగిరికి అవార్డు రావడం పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న దస్తగిరి

# యువగలం పాదయాత్ర 2 సంవత్సరాలు పూర్తి



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆదేశం మేరకు గౌరవ మంత్రి వర్యులు శ్రీ బి.సి జనార్థన్ రెడ్డి సూచన మేరకు సోమవారంనాడు సాయంత్రం 6గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర రెండు సంవత్సరములు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలను తెల్పుచున్నాము. ఈ కార్యక్రమంలో ఎం.వి శివ, రామిరెడ్డి, డి. చంద్ర శేఖర్ రెడ్డి, టైలర్ రాముడు, బొట్టుస్వామి, వేణుయాదవ్, ఎల్ రామమోహన్, మందా రవి, జి. బాషా, బ్రహ్మ నాయుడు, నారాయణ, జీవయ్య, ఆఫీసు గోపాల్ పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆదోని ఎస్సీ విభాగం అధ్యక్షులుగా ఏసేబు




**ఆదోని, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదోని ఎస్సీ విభాగం అధ్యక్షులుగా ఏసేబును నియమించడం జరిగింది. ఏసేబు సమాజంలో ముఖ్యమైన కీలక పాత్ర పోషించిన నేతగా, తమ సేవలతో ఎన్నో ప్రశంసలు పొందిన వ్యక్తిగా పరిగణించారు. ఆదోని వైఎస్సార్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులుగా ఏసేబును నియమించినందుకు సీఎం జగన్‌కు, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, ఎస్సీ మోహన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
మంగళవారం | 28 జనవరి 2025

# ఆళ్లగడ్డలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు



కృష్ణదేవరాల విగ్రహానికి పూలమాల వేసిన దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో శ్రీకృష్ణదేవరాయల 555వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక వై.పి.పి.యం కళాశాల వద్ద శ్రీ కృష్ణదేవ రాయల విగ్రహానికి ఆళ్లగడ్డ నియోజవర్గ బలిజ సంఘీయులు పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరా యలు చేసిన పరిపాలనను ప్రస్తుత ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆరు మండలాల బలిజ సంఘం నాయకులు డాక్టర్ ప్రసాద్,దొర్నిపాడు సిద్ది సత్య నారాయణ, ఆళ్లగడ్డ మండలం బలిజ సంఘం అధ్యక్షుడు పాంపల్లి మద్దిలేటి, చాగలమరి గుత్తి నరసింహులు, రామదాసు, ఆకుల వెంకటసుబ్బయ్య, నాగ ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజలను ఐక్యం చేయడంలో ప్రత్యేక స్థానం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజలను ఐక్యం చేయడం, యువతకు మ్యూజిక్ ను తన కీలకమైన అభిరుచి మూల స్తంభంగా సంబరం చేయడంలో ప్రత్యేక స్థానంగా నిలిచినట్లు చీఫ్ మార్కెటింగ్ అధికారి కార్తీక్ మొ హేంద్ర తెలిపారు." లివింగ్ ఇట్ లార్జ్" స్ఫూర్తిని సంబరం చేస్తూ.. సీ గ్రామ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మూడో ఎడిషన్ ను గొప్ప ప్రారంభాన్ని సూచించిందని చెప్పారు. దీనిని తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేసేలా ఇటీవలే హైదరాబాదులో గొప్ప ప్రదర్శనతో ప్రారంభించినట్లు తెలపడానికి తమకెంతో గర్వంగా ఉందన్నారు. దీని ద్వారా ఇనిస్టాలేషన్స్ లీన మయ్యే కళా ప్రదర్శనలు, ఆహారపు అనుభవాలు, పలు రకాల సంబరాలను సృష్టించిందని చెప్పుకొచ్చారు.

# దూడల కోసం యాజమాన్య పద్ధతులు పాటించాలి



కులుమాలలో దూడల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** దూడల కోసం వాటి యజమానులు తప్పని సరిగా యాజమాన్య పద్ధతులు పాటించాలని పశుసంవర్ధన శాఖ ప్రత్యేక అధికారి భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కులుమాల గ్రామంలో రాష్ట్రపశు సంవర్ధన శాఖ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో దూడల ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగేపశువుల ఆరోగ్యశిబిరం కూడా ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధన శాఖ అధికారులు మాట్లాడుతూ నేటి దూడలే రేపటి పశువులు కావున దూడల పెంపుదలలో యాజమాన్య పద్ధతులు తప్పని సరిగా పాటించాలని కోరారు. ఆరోగ్యంగా ఉన్న దూడల యజమానులకు బహుమతులు, లివర్ టానిక్, ఐరన్ధాతువు కలిగిన మందులకు అందజేశారు. జిల్లా ఉపసంచాలయకులు దర్గుప్రసన్నబాబు, జిల్లా పశుగణాంకాభివృద్ధి సంస్థ ఉపసంచాలకులు రాజశేఖర్ వైద్యులు వెంకటేశ్వర్లు, మహుమ్మద్ ఆలీ పాల్గొన్నారు.

## సాహితీవేత్త తంగిరాల సుబ్బారావు మృతి బాధాకరం - బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ప్రముఖ సాహితీ వేత్త తంగిరాల వెంకట సుబ్బారావు మృతి బాధాకరమని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. తంగిరాలతో ఉన్న జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. తంగిరాల వెంకట సుబ్బారావు రాయలసీమలో రెండు సంవత్సరాలు పర్యటించి రాయలసీమ సూర్య చంద్రులుగా పిలవబడే ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి బుడ్డా వెంగల్ రెడ్డిల జీవిత చరిత్రపై పుస్తకాం వ్రాశారు. 2021 జనవరి 6వ తేదీన అరుణ భారతి సాహితి సంస్థ ఆధ్వర్యంలో మాజీ న్యాయశాఖా మంత్రి ఏరాసు అయ్యపురెడ్డి సమక్షంలో బి.సి రాజారెడ్డి చేతులమీదుగా తంగిరాల సుబ్బారావు రేనాటి సూర్య చంద్రుల పుస్తకాన్ని ఆవిష్కరించారని బి.సి రాజారెడ్డి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. జానపద సాహిత్యం వీర గాథలు కాటమరాజు కథలు, రేనాటి సూర్య చంద్రుల చరిత్ర, జ్ఞాన తరంగాలు, తెలుగువీర గాథలు వంటి 20కి పైగా పరిశోధనాత్మక గాథలు రచించిన ఘనత తంగిరాల వెంకట సుబ్బారావుకు దక్కుతుందన్నారు.

# ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

**కోవెలకుంట్ల, మేజర్న్యూస్ :** వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ హెల్మెట్ను ధరించాలని కోవెలకుంట్ల సీఐ హనుమంతు నాయక్ సూచించారు. సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా కోవెలకుంట్ల పట్టణంలోని ప్రధాన రహదారిలో మహిళా పోలీసులచే బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడటం వలన సురక్షితంగా గమ్య స్థానం చేరుకోవచ్చునని, రోడ్డు ప్రమాదాలు, తదితర వాటి నుంచి బయట పడవచ్చునని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఇప్పటికే హెల్మెట్ లేని వాహనదారులను గుర్తించి జరిమానాలు కూడా విధించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, రేవనూరు ఎస్ఐ భూపాలుడు, సంజామల ఎస్ఐ రమణయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రగతి కోసం యువ గళం పాదయాత్ర

యువగళానికి రెండేళ్లు పూర్తి పట్ల కేక్ కట్ చేసిన టీడీపి శ్రేణులు



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** నారాలోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికి సరిగ్గా రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఎమ్మిగనూరులో టీడీపి శ్రేణులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరిగ్గా రెండేళ్ల క్రితం యువగళం తొలి అడుగు పడిందని తెలిపారు. ఆటంకాలు ఎదురైనా, అనేక ఇబ్బందులు సృష్టించినా అడ్డుకోవాలని కుట్రలు పన్నినా, జనమే బలమై, బలగమై యువనేత నారా లోకేశ్ యువగళం పాదయాత్రను జైత్రయాత్రగా నడిపించారని ప్రశంసించారు. రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లోకేశ్ ఆలోచనలకు యువత పెద్ద ఎత్తున ఆకర్షితులౌతున్నారని, పాదయాత్ర సమయంలో ప్రజలు విన్నవించుకున్న సమస్యలను పరిష్కరించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. యువత భవిష్యత్తుకు, రాష్ట్ర అభివృద్ధికి ఆయన అన్ని విధాలా పాటుపడుతున్నారని తెలిపారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టి విద్యార్థులను ఉన్నత మార్గంలో నడిపించేందుకు ప్రయత్నిస్తున్నారని, రాష్ట్రాన్ని ఐటీ హబ్గా మార్చేందుకు ఏఐ టెక్నాలజీకి దేశంలో ఏపీని కేంద్రంగా మార్చడానికి ఆయన చేస్తున్న కృషి హర్షణీయమని టీడీపీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉరుకుందయ్య శెట్టి, గట్టు అల్తాఫ్, కొండయ్య చౌదరి, బందే నవాజ్, రంగస్వామి గౌడ్, దాదా సాహెబ్, రామకృష్ణ నాయుడు, వహీద్, కటారి రాజేంద్ర, కలీముల్లా, సలీమ్, వాల్మిక రాజు, ఈరన్న, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించాలి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** పుట్టగొడుగుల ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పిం చాలని ప్రజా సంఘాల నాయకులు సిపిఐ మండల కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి సుధాకర్, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్ర నాథ్, ప్రగతిల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న, సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ విద్యాసాగర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రతినిత్యం కార్మికులకు ఏదో రూపంలో ప్రమాదాలు జరుగుతున్న ఫ్యాక్టరీ యాజమాన్యం రక్షణ చర్యలు చేపట్టడం లేదని కార్మికులను ఫ్యాక్టరీల్లో పనిచేసే నిర్ణయిత సమయము కంటే ఎక్కువ సమయం పనులు చేయిస్తున్నారని అన్నారు కార్మికులకు రెండు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించి ఉద్యోగ భద్రత రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్ హుస్సేన్ రాము వెంకటేష్ పాల్గొన్నారు.

# యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని అఖిల భారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ జి. మద్దయ్య యాదవ్ తెలిపారు. సోమవారంనాడు పట్టణంలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో అఖిలభారత యాదవ మహాసభ 2025 క్యాలండర్ను యాదవ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని తెలిపారు. ఐక్యమత్యంతో తమ హక్కుల సాధన కోసం యాదవులు ఉద్యమించాలన్నారు. తెలుగుతోనే యాదవుల అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోవాలని త్వరలోనే అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి యాదవులను చైతన్యం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ మండలాధ్యక్షుడు ఘనమద్దిలేటి యాదవ్, ఉపాధ్యక్షులు బాలా వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి శంకర్ యాదవ్, కార్యదర్శి రంగస్వామి యాదవ్, సమాజ్వాది పార్టీ రాయలసీమ కోఆర్డినేటర్



క్యాలండర్ ఆవిష్కరిస్తున్న యాదవ సంఘం నాయకులు

పాండు రంగ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరాములు యాదవ్, నందవరం అన్నసత్రం అద్యక్షులు బాలా వెంకటేశ్వర్లు యాదవ్, సంఘం నాయకులు పలుకూరు రాం పుల్లయ్య యాదవ్, ఘనమద్దిలేటి యాదవ్, గణేష్ యాదవ్, కటికవానికుంట చంద్రుడు యాదవ్, కుమార్స్వామి యాదవ్ తదితర యాదవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# హైవే పై నిర్మిస్తున్న వంతెనను వెడల్పు పెంచాలి.. జనసేన బిజెపి నాయకులు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలోని చిలిమిళ్ళ లింగాల కొత్తపల్లి మండలాలకు అనుసంధానం చేస్తూ వంతెన ఎత్తును పెంచాలని అదేవిధంగా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని జనసేన నాయకులు రాము బిజెపి నాయకులు మురళీ మోహన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం సంగమేశ్వరం కొలనుభారతి ఇక్కడి నుండి రాకపోకలు సాగుతుంటాయని వాటిని దృష్టిలో పెట్టుకొని జాతీయ రహదారి 340 సి లో నిర్మిస్తున్న ఓవర్ బ్రిడ్జిని ఎత్తు పెంచి పక్కన సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.




వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# సిబియస్ఈ జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు రిడ్జ్ విద్యార్థులు

**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్:**

లక్ష్మీపురం సమీపంలోని రిడ్జ్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులు రీతు సింధు, షెర్లిన్ సంజీవ్ లు నవంబర్ 11, 12 -2024 వ తేదీలలో విజయవాడలో నిర్వహించిన సి.బి.యస్.ఇ రీజనల్ సైన్స్ ఎగ్జిబిషన్లో మొదటి బహుమతి సాధించి జాతీయస్థాయి ఎగ్జిబిషన్ కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు జనవరి 30 నుండి ఫిబ్రవరి 1 వరకు హర్యానా రాష్ట్రంలోని గురుగ్రామ్ లో జరిగే జాతీయస్థాయి సి.బి.యస్.ఇ సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొంటున్నట్లు పాఠశాల సీ.ఈ.ఓ గోపీనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి, చక్కని తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయురాలు శ్రీమతి దెబోరా దేవ ప్రియా రాజ్ కు పాఠశాల యాజమాన్యం వారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో కూడా తమ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరచాలని తమ ఆకాంక్షను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో- సీ.ఈ.ఓ సౌమ్య గోపీనాథ్ గారు, డీన్ రాజేంద్రన్ గారు, ప్రిన్సిపల్ రాజ్ కమల్ గారు మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల చైతన్యం "సూర్య" పత్రికతోనే సాధ్యం

**2025 క్యాలెండర్ ఆవిష్కరణ లో నేతలు ఉద్ఘాటించారు**



**కోడుమూరు, మేజర్ న్యూస్ :** సూర్య క్యాలెండర్ 2025 ఆవిష్కరణ సోమవారం స్థానిక శ్రీరాములదేవాలయంలో జరిగింది. ముందుగా పోలీస్ స్టేషన్ లో యస్ ఐ శ్రీనివాసులు, తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ వెంకటేష్ నాయక్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రాముడు, ఎన్ఆర్ఇజియస్ మొదిన్ లతో ఆవిష్కరించగా సాయంకాలం శ్రీరాములదేవాలయంలో వైసీపీనాయకులు లాయర్ ప్రభాకర్, మల్లారెడ్డి,లింగమూర్తి,ధర్మారెడ్డి, టీడీపీ నాయకులు ఎల్లప్ప నాయుడు, బలరాం,వర్కుర్ కృష్ణ, జొల్లు రాముడు, గ్రామభి వృద్ధి కమిటీ నాయకులుడా,షాకీర్, జయన్న, జయరాం, మాలమ హానాడు రాష్ట్ర నాయకులు మునిస్వామి,ఎ పి చేనేత కార్మికసంగం రాష్ట్ర నాయకులు మాధవస్వామి, సిపిఎం నాయకులు రమేష్, ఎంఆర్పియస్ నాయకులు నాగేష్,లు మాట్లాడుతూ నిజాలను నిక్కచ్చిగా వెలుగోకి తెస్తోందన్నారు. బడుగు బలహీన వర్గాల వార్తలను నిరంతరం సమాజంలోకి వెదజల్లే ఏకైక పత్రిక సూర్య అని వారు కొనియాడారు. ప్రస్తుతం వున్న సమాజంలో పత్రిక లు పార్టీల పరంగా నడుస్తున్న సమయంలో ఏ పార్టీకి కొమ్ముకాయకుండా నిజాలను నిర్భయంగా బయట పెట్టడమే కాకుండా అవినీతిని, అన్యాయాలను ప్రచురించిన వాస్తవాలను మనము చూస్తున్నామన్నారు. సూర్య పత్రిక అభివృద్ధి కోసం అందరం కృషి చెయ్యాల్సిన ఆవశ్యకత మనపై ఉందన్నారు. సూర్య పత్రిక అభివృద్ధికి సహకరిస్తామన్నారు. బుడగజంగాల సంఘము నాయకులు మద్ది, యాదవ సంగం నాయకులు తరుమలయ్య, గిడ్డయ్య, రాజు,లక్ష్మన్న,ఎఐయస్ఎఫ్ నాయకులు అల్తాఫ్, ఎఐవైఎఫ్ నాయకులు శ్రీకాంత్, ఎపి చేనేత కార్మిక సంగం నాయకులు మహబూబ్, బాషా, తదితరులు పాల్గొన్నారు.

# ముద్దటమాగి ఆదర్శ పాఠశాలలో మద్యం మత్తులో ప్రధానోపాధ్యాయుడు వీరంగం



మద్యం బాటిల్‌ను చూపిస్తు ప్రధానోపాధ్యాయుడితో వాదన చేస్తున్న విద్యార్థుల తండ్రులు



ఎంఈఒ జగన్నాథంకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద మండలం ముద్దటమాగి ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న జయరాజు మద్యం సేవించి ఆ మత్తులో సోమవారం వీరంగం సృష్టించారు.పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులను ప్లాస్టిక్ ఫైఫ్‌తో చితక బాధాడు.5వ తరగతి చదువుకుటుంన్న విద్యార్థి బాలాజీ కాళ్ళు చేతులకు విక్షణ రహితంగా బాధడంతో ఆ విద్యార్థి గాయ పడ్డాడు.విద్యార్థి బోరున ఎడ్చుకుంటు ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఎమి జరగిందని విచారించారు.పాఠశాల టాయిలెట్‌లో మద్యం బాటిల్‌ను పెట్టి మద్యం సేవించి వసస్తున్నారని ఆదృశ్యాన్ని చూసినందుకు నన్ను కోట్టాడని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామ ప్రజలు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జయరాజుతో మద్యం బాటిల్ చూపిస్తు వాదనకు దిగారు.విద్యాలయంలో మద్యం సేవించడం కాకుండా విద్యార్థులను కోట్టడం సహించరానిదని వాదనకు దిగడంతో మీరేమి చేసుకుంటారో చేసుకోండి మహా అయితే ఉద్యోగం నుండి తీయిస్తారు అంతే కదా అని ఆయన నిర్లక్ష్యంగా మాట్లాడడంతో ఆగ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు ఈ ప్రధానోపాధ్యాయుడు మాకు వద్దు ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విచారణ నిమిత్తం వచ్చిన ఎంఈఒ..2 జగన్నాథంకు వినతిపత్రం ఇచ్చారు.తరవాత పాఠశాల గేట్‌కు తాళం వేశారు.ఒక్క రోజు కాదు ప్రతిరోజు పాఠశాలకు మద్యం సేవించి వస్తారని ఫిర్యాదులో పేర్కోన్నారు.స్పందించిన ఎంఈఒ జగన్నాథం వెంటనే డిఈఒ శ్యామూల్ పాల్‌కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు డిఈఒ ప్రధానోపాధ్యాయుడు జయరాజును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వ్యాలు అందించారు.ఇలాంటి ఘటన పునారావృతం కాకుండా ఉండాలంటే ప్రధానోపాధ్యయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు విద్యాశాఖాధికారులను కోరారు.

# లోకేశ్ పాదయాత్ర ప్రజలకు భరోసానిచ్చింది

- **టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు**
- **యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదోనిలో టీడీపీ నేతల సంబరాలు...**



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న టిడిపి శ్రేణులు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** నారా లోకేష్ పాదయాత్రతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఒక ధైర్యం, భరోసాను ఇచ్చింది అని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్నారు. ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు..లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం ఆయన కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర సందర్భంగా ఆనాడు రాష్ట్రంలో ఎదురైన ఆటంకాలు, కేసులు, దాడులని అధిగమిస్తూ నారా లోకేశ్ తన అంకితభావాన్ని నిరూపించుకున్నారని వ్యాఖ్యానించారు. యువతలో ఉత్సాహం నింపడంతోపాటు ప్రజల అభిమానం సాధించడం తద్వారా టిడిపి పార్టీని అధికారంలోకి తీసుకుని రావడంలో లోకేశ్ చేసిన 3,132 కి.మీ యువగళం పాదయాత్ర ఎంతో కీలకంగా నిలిచిందన్నారు. ఈ యాత్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. యువత, మహిళలు, రైతులు, బడుగు వర్గాల అభివృద్ధికి నిరంతరం లోకేశ్ పాటుపడుతున్నారని చెప్పారు. ఈ యాత్ర ఆయనలోని నాయకత్వ లక్షణాలను ప్రజల ముందుకు తీసుకువచ్చిందని అభిప్రాయపడ్డారు. టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ.. లోకేశ్ కొండంత ధైర్యాన్ని ఇస్తున్నారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలకు తగినట్లు ఆయన కొడుకు లోకేశ్ కూడా రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నట్లు ఉమాపతి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువగళంకు రెండేళ్లు పూర్తి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :**
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. సోమవారం ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు టీడీపీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడిపి నాయకులు సాంబశివారెడ్డి, రామా నాయుడులు మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు వైసీపీ ఆరాచకాలను ఎండగడుతూ నారాలోకేష్ గ్రామీణ ప్రాంతాల్లో చేసిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఒకవైపు ప్రజలను చైతన్య పరుస్తూ, మరో వైపు గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు తెలుసుకుంటూ, ముందుకు సాగారన్నారు. ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చాక ఆ సమస్యలు పరిష్కరించేందుకు నడుం భిగించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చక్రాల ముని నాయుడు, మీరా హుస్సేన్, శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# జాతీయ అంతర్జాల సదస్సులో ప్రతిభ చాటిన క్లస్టర్ విద్యార్థులు



**కర్నూలు స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:**కెఆర్కె ప్రభుత్వ కళాశాలఆద్దంకి నిర్వహించిన గణితమృతం జాతీయ అంతర్జాల సదస్సులో క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల విద్యార్థులు డి నిఖిల్ సెకండ్ బీకాం, ఇ. లక్ష్మీనరసింహ సెకండ్ బిఎ సంయుక్తంగా సమర్పించిన అప్లికేషన్స్ ఆఫ్ బయో స్టాటస్టిక్స్ అనే పరిశోద నపత్రంలో ప్రథమ స్థానంలో ఎంపికై ఉత్తమ పరిశోధనగా పత్రంగా రూ 2000 నగదు బహుమతిని గెలుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా క్లస్టర్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్, రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బిఆర్ ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ యూనివర్సిటీ డీన్ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ డాక్టర్ అక్తర్ బాను విజేతలను అభినందించారు. పరిశోధన వైజ్ఞానిక ఆవిష్కరణలో క్లస్టర్ యూనివర్సిటీ విద్యార్థులు ముందుండాలని వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ సూచించారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**-ఎమ్మిగనూరు ఎస్డీపిఓ ఎం. ఉపేంద్ర బాబు -సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు..**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై విద్యార్థులు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మిగనూరు ఎస్డీపిఓ ఎం. ఉపేంద్రబాబు అన్నారు. సోమవారం పెద్దకడుబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామానికి సమీపంలో ఉన్న ఎస్.ఎం.ఎల్ డీగ్రీ కళా శాల నందు సైబర్ నేరాలపై విద్యార్థు లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సు కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ సుశీలమ్మ అధ్యక్షుతన జరిగింది. ఈసందర్భంగా ఆయన పలువురి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు తూ సైబర్ నేరాలు రోడ్డుప్రమాదాల నివారణ, మహిళలు పట్ల అసభ్యంగా ప్రవర్తించడం పై వారికి అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థిలందరూ క్రమశిక్షణ కల్గి ఉండి ఆత్మా విశ్వాసం పెంపోందించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి. కళాశాల అధ్యాపకులు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్దతు ధరపై కందుల కొనుగోలు



కందుల కొనుగోళ్లను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మార్క్‌ఫెడ్ వారి ఆధ్వర్యంలో కనీస మద్దతు ధర రూ.7, 550లకు కందులను కొనుగోలు కార్యక్రమాన్ని సోమవారం పట్టణంలోని రైతుసేవా కేంద్రంలో మాజీ ఎంపిపి జ్ఞానేశ్వర్ గౌడ్, టిడిపి మండల అధ్యక్షులు టి.బలరాంగౌడ్, టిడిపి తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, నాయకులు రమాకాంత్‌రెడ్డి, పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్ మాట్లాడుతూ రైతు సోదరులందరూ గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి కందులను మద్దతు ధరపై అమ్ముటకు నమోదు చేసుకోవాలన్నారు. ఎకరానికి 5 క్వింటాల వరకు ఒక్క రోజుకు 40 క్వింటాల చొప్పున 100 క్వింటాల వరకు ఒక్కొక్క రైతు నుండి కొనుగోలు చేయడం జరుగుతుం దన్నారు. ఖరీఫ్ 2024లో కంది సాగుచేసి పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందన్నారు. మండల వ్యవసాయ అధికారి ఆర్.అక్బర్‌భాషా, కర్నూలు మార్క్‌ఫెడ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తేజవరప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరంలో 1500ల జీవాలకు నట్టల నివారణ మందులు



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ఈ నెల 20వ తేది నుండి నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుందని, ఈ రోజు సోమవారం నగళ్ళపాడు గ్రామంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబరంలో సుమారు 1500 గొర్రెలు, మేకలు, పోట్టేళ్ళకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని చాగలమర్రి ప్రాంతీయ పశువైద్య సంచాలకులు వరప్రసాద్ తెలిపారు. అలాగే యదకు రాని పశువులకు, మినరల్ మిక్చర్, చంటి దూడలకు నట్టల నివారణ మందులను వేశామన్నారు. అదేవిధంగా యదకు రాని పశువులకు పరిక్షలు నిర్వహించి యదకు రావటానికి మందులు వేశామన్నారు. అదే విధంగా వివిధ రకాల అనారోగ్యానికి గురైన సుమారు 200ల దూడలకు, జీవాలకు, పశువులకు వైద్య చికిత్సలు అందించినట్లు ఏడి వరప్రసాద్ తెలపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రవీంద్రారెడ్డి. దీపిక సిబ్బంది ఏహెచ్లు తిరుపతయ్య, జ్యోతిక తదితరులున్నారు.

# బైక్ ప్రమాదంలో.. వ్యక్తికి తీవ్ర గాయాలు..

**ఆలూరు, మేజర్ న్యూస్ :**



ఆలూరు మండల పరిధిలోని మనేకుర్తి గ్రామం దగ్గర ఆలూరు నుండి గోనెగండ్ల మండలంలోని సొంత ఊరు అల్వాల్ వెళ్తున్న ఆనంద్ రాజు కుమారుడు అశోక్ మనేకుర్తి దగ్గర జాతీయ రహదారి అధికారులు రోడ్డుపై వేగం తగించడానికి ఉచిన డ్రమ్ములను ఢీ కొని తీవ్రంగా గాయపడ్డారు. చుట్టుపక్కల ప్రజలు గాయపడ్డ అశోక్ ని అంబులెన్స్ లో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆలూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారన చేస్తామన్నారు.

సూర్య



## మహానంది క్షేత్రంలో నందికి అభిషేకం



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో గర్భాలయం ముందు వెలసిన నందికి ఘనంగా అభిషేక కార్యక్రమం నిర్వహించారు. సోమవారం పుష్య బహుళ మహా ప్రవేశ కాలంలో వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మల ఆద్వర్యంలో పంచామృత అభిషేకాలను నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, పుణ్యాహవచనం కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పంచామృతాభిషేకాలను నిర్వహించారు.

మహానందీశ్వర దంపతులకు పల్లకి సేవ : మహానంది పుణ్య క్షేత్రంలో శ్రీగంగ కామేశ్వరి సమేత మహానందీశ్వర స్వామివార్లకు ఘనంగా పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం రాత్రి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలవు తీర్చి ప్రత్యేక అలంకారాలు చేసి వేదపండితుల వేదమంత్రాలతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవా కార్యక్రమం ఆలయ ప్రదక్షణగా గోమాత, నందీశ్వరుడి సమేతంగా నిర్వహించారు. భక్తుల ఓంకార నామ స్మరణతో అత్యంత వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.

## జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా చేయాలి

■ జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూలు జిల్లాను అధికారులు సమిష్టి కృషితో కుష్టు రహిత జిల్లాగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సునయన ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమానికి సంబంధించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారు కుష్టు వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలను స్మరించుకుంటూ 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జిల్లాలో స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధికి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆస్పత్రుల్లో డయోగ్నసిస్, చికిత్స ఉచితంగా లభిస్తుందన్నారు. బాపూజీ ఆశించినట్లుగా సమాజంలో కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వున్న వివక్షను, చిన్నచూపును తొలగించి, వారిని ప్రధాన జన జీవన స్రవంతిలోకి తీసుకురావడానికి అన్ని విధాలా కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా కుష్టు, ఎయిడ్స్ టీబీ అధికారి డాక్టర్ భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శాంతికళ, జిల్లా న్యూక్లియస్ వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున రెడ్డి, విజయ ప్రకాష్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## పరిష్కార పురోగతిని అర్జీదారుడుకి తెలియజేయాలి

**నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**





**కర్నూల్ నగరం, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదులు పునరావృతం కాకుండా, సమస్యల పరిష్కార దశను ఎప్పటికప్పుడు అర్జీదారుడికి తెలియజేయాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు వచ్చాయి. అర్జీదారుల సమస్యలు ఒక్కొక్కటిగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పంటపొలాలకు సాగునీరు అందించాలి

– పందికోన రిజర్వాయర్లు సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** హంద్రీనీవా ప్రధాన కాల్వ కింద ఉన్న కుడి– ఎడమ కాల్వల పనులను పూర్తి చేసి పంట పొలాలకు సాగునీరు అందించాలని డిసిసి జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బోయ క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం కొత్తపల్లి రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హంద్రీనీవా రిజర్వాయర్ కింద ఉన్న పడి, ఎడమ కాల్వ పనులను పూర్తి చేసినట్లయితే జిల్లాలో 61వేల నాలుగు వందల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించి యుద్ధ ప్రాతి పదికన పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు నియోజకవర్గ ఇంచార్జీలు రమేష్ యాదవ్, ఖాసీంవలి, లక్ష్మి నారాయణ, నాయ కులు హర్షవర్ధన్,మహ్మద్, సుల్తాన్, సాంబ, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



రిజర్వాయర్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్‌నాయకులు

## 30న శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల 35వ ఆరాధన





**ఆస్పరి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో ఈనెల 29, 30వ తేదీలలో శ్రీశ్రీశ్రీ చింతలాముని, నల్లారెడ్డి స్వాముల 35వ ఆరాధన మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పార్వతి, సర్పంచ్ శంకరమ్మ, గ్రామ పెద్దలు తెలిపారు. 29న బుధవారం మాఘ శుద్ధ అమావాస్య ఉదయం 8.30గంటల నుండి గణపతి పూజ, పుణ్యవచనం, కంకణాధారణ, ఋత్వికరణం, పంచవ్యప్రాశనం, కలశ స్థాపన, అభిషేకం, తదితర పూజా కార్యక్రమాలు జరుగును. మధ్యాహ్నం 12గంటలకు మహామంగళహారతి, తీర్థప్రసాదాలు, సాయంత్రం 6గంటలకు గణపతి హోమం, సుదర్శనహోమం, ప్రదోష పూజ, రాత్రి 8గంటలకు గీతోపన్యాసము తదితర పూజలు నిర్వహిస్తారు. 10న గురువారం మాఘ శుద్ధ పాఢ్యమి 8గంటలకు ప్రాతః కాలపూజ, పంచామృతాభిషేకం, 10గంటల రుద్రహోమం, నవగ్రహా వాస్తుహోమములు, 12గంటలకు అష్టదికల్పక, కూష్మాం డ బలి ప్రధానము, పూర్ణహుతి, కలశ ఉద్వసన, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. రాత్రికి భజన పోటీలు నిర్వహిస్తారు.

## ఆదోని మార్కెట్‌యార్డు కమిటీ ఛైర్మెన్‌పదవి బీసీ మైనార్టీ నాయకులకు కేటాయించాలి

– బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని మార్కెట్‌యార్డు కమిటీ ఛైర్మన్ మైనార్టీ బీసీ నాయకులు టీడీపీ సీనియర్ నాయకులు ఫకృద్దీన్ భార్య బీబి ఫాతిమాకు కేటాయించాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి నాయుడు పేర్కొన్నారు. సోమవారం భీమాస్ రెసిడెన్సియల్ ఫంక్షన్ హాలులో రౌండు టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆదోని మార్కెట్ యార్డు ఛైర్మన్ రిజర్వేషన్లో భాగంగా, ముస్లీం మైనార్టీ(బీసీ)లకు ఇవ్వడం గర్వకారణమని బీసీ ఫెడరేషన్ తరఫున సీఎం చంద్రబాబుకు, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదోని మార్కెట్‌యార్డు ఛైర్మన్ పదవి ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. ఈ సమావేశంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కత్తి హనుమంతరావు, ఢణాపురం శేషన్న, డివిజన్ లీగల్ అడ్వైజర్ ఆనంద్, ఉరుకుందు, దేవిశెట్టి ప్రకాష్, బీసీ నాయకులు రాముడు, వీరభద్రప్ప, సతీష్, ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్రతోనే రాష్ట్రంలో టీడీపీకి అధికారం



మొలగవల్లిలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ మోహన్ రాజ్, అశోక్ యాదవ్

**ఆలూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీజాతీయ కార్యదర్శి,మంత్రి నారాలోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ద్వారానే రాష్ట్రంలో టీడీపి అధికారంలోకి వచ్చిందని మొలగవల్లి గ్రామ సర్పంచ్ మోహన్ రాజ్,మండల. కన్వీనర్ అశోక్ యాదవ్ లు అన్నారు.సోమవారం ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామంలో టీడీపి నాయకులతో కలిసి వారు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి రెండేళ్లు అయిన సందర్భంగా టీడీపీ అభిమానులు,కార్యకర్తలు సంబరాలు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబెర్ లు ఉసేన్, నెట్టేకల్,సూరి, పరశురాం, తిక్కన్న,గోవిందు,శీను లు పాల్గొన్నారు.